TGTEL/26/A0372

మన మహాతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : డాక్టర్. ప్రకాష్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 100 శుక్రవారం, మే 08, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

రైతుబంధు ఎగ్గొట్టింది బీఆర్ఎస్

ఇచ్చింది రేవంత్ సర్కార్

హనుమకొండ, మే 7 : రైతులందరూ ఆర్గానిక్ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు) వ్యాఖ్యానించారు. రసాయనాల వాడకాన్ని తగ్గించకపోతే వ్యవసాయమే ప్రశ్నార్థకంగా మారుతుందని పేర్కొన్నారు. ఈరోజు (గురువారం) హనుమకొండలో జరిగిన రైతుమేళాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. నిన్న బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డిపై చౌవకబారు వ్యాఖ్యలు చేశారని ధ్వజమెత్తారు. రుణమాఫీపై కేటీఆర్ అండ్ కో అసత్యాలు మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. రుణమాఫీపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కి లేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు ఎగ్గొడితే సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చారని ప్రస్తావించారు.యుద్ధం వల్ల యూరియా ఆగిపోయినా మన రైతులకు యూరియా అందించామని మంత్రి తుమ్మల తెలిపారు. యూరియాపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదన్నారు. ఎన్ని కష్టాలు ఉన్నా రూ.లక్షకోట్లను రైతుల కోసం ఖర్చుపెట్టామని తెలిపారు. కేసీఆర్ హయాంలోని అవినీతి, అహంకారాన్ని రైతులు ఎప్పటికీ మరచిపోరని చెప్పుకొచ్చారు. కాకతీయుల గడ్డపై కేటీఆర్ అండ్ కో చేసిన ప్రసంగాన్ని ప్రజలంతా అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. మొక్కజొన్నలు కొనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. ధాన్యం, మొక్కజొన్నలు వీలైనంత త్వరగా కొనుగోలు చేయాలని వేదికపైనే కలెక్టర్లను ఆదేశిస్తున్నానని అన్నారు.దేశంలో రైతులకు యూరియా అందించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తుమ్మల తెలిపారు. రైతులకు సంబంధించిన అంశంలో వెనకడుగు వేయబోమని అన్నారు. బీఆర్ఎస్ నేతలు కొంతమంది తనను అవమానపరచాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. అన్నదాతలు పంట మార్పిడి చేయాలని, ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దిశానిర్దేశం చేశారు.

రిసార్ట్‌కు 28మంది అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు

చెన్నై: తమిళనాడులో నూతన ప్రభుత్వ ఏర్పాటుపై సందిగ్ధత నెలకొనడంతో అన్నాడీఎంకే తమ ఎమ్మెల్యేలను పుదుచ్చేరిలోని రిసార్టుకు తరలించింది. సుమారు 28 మంది ఏఐఏడీ ఎంకే ఎమ్మెల్యేలకు వసతి కల్పించినట్లు తెలుస్తోంది. ఈ ఎమ్మెల్యేలు అన్నాడీఎంకే సీనియర్ నాయకుడు సి.వి. షణ్ముగం మద్దతు దారులని వార్తలు వస్తుండటంతో రాజకీయ వర్గాల్లో అనేక ఊహాగానాలకు దారితీసింది. కాగా, అన్నాడీఎంకే తరఫున ఎన్నికైన 47 మంది ఎమ్మెల్యేల్లో కొంత మంది విజయ్ నేతృత్వంలోని టీవీకేకు మద్దతిచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని తమిళనాడు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి.

హైడ్రాను తెలంగాణ వ్యాప్తంగా

విస్తరిస్తాం

నల్లగొండ, మే 7 : హైడ్రాను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడానికి తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా హైడ్రా కావా లని ప్రజల నుంచి వినతులు వెల్లువెత్తుతు న్నా యని పేర్కొన్నారు. (గురువారం) మిర్యాలగూడలో రంగనాథ్ పర్యటించారు. పలు కార్యక్ర మాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిర్యాలగూడలోని ఎన్ఎస్పీ గెస్ట్ హౌస్‌లో రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. కబ్జాలపై హైడ్రాకు వేలాదిగా ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఆయా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా తాము చర్యలు చేపడుతున్నామని వివరించారు. నాలుగు వారాలపాటు ప్రజావాణిని రద్దు చేశామని చెప్పుకొచ్చారు. ఇప్పుడున్న దరఖాస్తులను పరిష్కరించడం కోసమే ప్రజావాణిని రద్దు చేశామని ప్రస్తావించారు. హైడ్రాకు వ్యతిరేకంగా కొందరు కోర్టును ఆశ్రయిస్తున్నారని తెలిపారు. కబ్జాల నుంచి సుమారుగా రూ. 85 వేల కోట్ల విలువైన భూములను కాపాడామని వెల్లడించారు. మరో ఏడాదిలో రూ.లక్ష కోట్లు విలువ చేసే భూములను తాము కాపాడుతామని స్పష్టం చేశారు. హైడ్రా పరిధిలోనే రూ.10 లక్షల కోట్ల విలువ చేసే భూములు కబ్జాకు గురైనట్లు తమకు సమాచారం ఉందని రంగనాథ్ పేర్కొన్నారు.

డ్రగ్స్ కట్టడి చేయడమే

తొలి ప్రాధాన్యం

హైదరాబాద్, మే 07: రాష్ట్రంలో డ్రగ్స్ కట్టడి చేయడమే తమ తొలి ప్రాధాన్యమని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. రిపీటెడ్‌గా డ్రగ్స్ కేసులో పట్టుబడితే పీడీ యాక్ట్ తరహా చట్టాన్ని ఉపయోగిస్తామన్నారు. రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గురువారం తొలిసారిగా ఈగల్ ఫోర్స్‌పై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలోని 35 విభాగాలపై సమీక్ష నిర్వహించామని తెలిపారు. నార్కోటిక్స్‌పై అలర్ట్‌గా ఉన్నామని.. డ్రగ్స్ కట్టడి చేయడంలో మొదటి ప్రాధాన్యతతో ఉన్నామన్నారు.రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా జరిగిన ఆపరేషన్‌పై ఈ సమీక్షలో చర్చించామని వివరించారు. ఈగల్ ఫోర్స్ ద్వారా మంచి ఫలితాలు వచ్చాయని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో ఆపరేషన్‌లు నిర్వహించడం ద్వారా నిందితులను అరెస్ట్ చేసి.. వారి వద్ద నుంచి భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. డ్రగ్స్ విషయంలో సరఫరాతోపాటు డిమాండ్.. ఈ రెండింటిపై దృష్టి సారించామని పేర్కొన్నారు.ఈగల్‌లో సిబ్బంది కొరత ఉందన్నారు. సివిల్ ఫోర్స్ అవసరం కూడా ఉందని చెప్పారు. డ్రగ్స్ సప్లయర్స్ ఆస్తులను సీజ్ చేయడం వంటి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ ప్రకటించారు. జిల్లాలో కమిషనర్లు, ఎస్పీలు కూడా డ్రగ్స్ కట్టడిలో కీలక పాత్ర పోషించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. జిల్లా స్థాయిలో నిఘా లోపించిందని ఈ సమీక్షా ద్వారా బహిర్గతమైందని చెప్పారు. నార్కోటిక్ ఐదు పోలీస్ స్టేషన్‌లు మంచిగా పని చేసి, ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఇక నుంచి యూనివర్సిటీలతోపాటు విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే ఆ బాధ్యత యజమాన్యాలదేనని డీజీపీ సీవీ ఆనంద్ కుండబద్దలు కొట్టారు. రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ డీ అడిక్షన్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జిల్లాల్లో అధికారులు డ్రగ్స్ కేసుల దర్యాప్తు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమైందన్నారు. జిల్లాల్లో డ్రగ్స్ కేసుల విచారణపై అధికారులకు ఈగల్ ఫోర్స్ ద్వారా ఇస్తామని డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు.

ఈనెల 20లోగా డబుల్ బెడ్ రూం

ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

హైదరాబాద్ :ఈనెల 20వ తేదీలోగా డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర గృహనిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. అర్హులైన పేదలను లబ్ధిదారులుగా ఎంపిక చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని మంత్రి సూచించారు. గతంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం సేకరించి వినియోగించని భూముల్లో అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు.హౌసింగ్, రెవెన్యూ అంశాలపై : లక్షకు పైగా జనాభా ఉన్న మండలాల్లో అదనపు తహశీల్దార్‌ను నియమించనున్నట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. జిల్లా కలెక్టర్లు దానికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. ప్రతీ పేదవాడికి సొంత ఇల్లు, నిజమైన భూ యాజమానులకు చట్టపరంగా హక్కులను కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. హౌసింగ్, రెవెన్యూ అంశాలపై ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కలెక్టర్లతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమావేశమయ్యారు.అక్రమాలకు తావులేకుండా : ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు సమన్వయంతో ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు చేరువ చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో ఎక్కువ అధికారాలను కలెక్టర్లకే ఇచ్చినట్లు మంత్రి వివరించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన బిల్లులను సకాలంలో విడుదలయ్యేలా చూడాలని కలెక్టర్లకు మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా అర్హులకే ఫలాలు దక్కేలా చూడాలని ఎక్కడ పొరపాటు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు.భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం : రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో రెవెన్యూ, రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు నూతన భవనాలను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. రెవెన్యూ, అటవీ తదితర శాఖల మధ్య ఉన్న భూవివాదాల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ఆయా విభాగాలు ఉమ్మడిగా సర్వే చేయడమే మార్గమని అన్నారు.నల్గొండ జిల్లా కేంద్రంలో కొత్త రిజిస్ట్రేషన్ ఆఫీసు, నల్గొండ అర్బన్, రూరల్ ఎమ్మార్వో కార్యాలయాలు ఏర్పాటు చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరగా మంత్రి పొంగులేటి దానికి అంగీకరించారు. ఈ సమావేశంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ జి చిన్నా రెడ్డి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

ప్రజా తీర్పును అగౌరవ పరుస్తున్న

తమిళనాడు గవర్నర్

హైదరాబాద్, మే 07: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకేను ప్రజలు గెలిపిస్తూ తీర్పు ఇచ్చారని.. దానిని ఆ రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ అగౌరవపరుస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్న తమిళనాడు గవర్నర్.. ప్రజా తీర్పును గౌరవించాలని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం తమిళనాడులో చోటు చేసుకున్న తాజా పరిణామాలపై గురువారం హైదరాబాద్‌లో విలేకర్లతో టీపీసీసీ చీఫ్ మాట్లాడారు.108 స్థానాలు గెలిచి సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించిన టీవీకేను ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించకపోవడం దురదృష్టకరమని మహేశ్ కుమార్ గౌడ్ అభివర్ణించారు. గవర్నర్ తీరు రాజ్యాంగ స్ఫూర్తిని సమాధి చేసేదిగా ఉందన్నారు.గవర్నర్ తీసుకుంటున్న ఈ నిర్ణయాలు.. ఢిల్లీలో బీజేపీ హైకమాండ్ నుంచి వస్తున్నాయనే అనుమానం తనకు కలుగుతుందన్నారు. సింగిల్ లార్జెస్ట్ పార్టీకి అవకాశమివ్వాలని సర్కారియా కమిషన్‌తోపాటు ఎస్ఆర్ బొమ్మై కేసులో సుప్రీంకోర్టు తీర్పులు స్పష్టంగా చెబుతున్నాయని ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ వివరించారు. గవర్నర్‌కు రాజ్యాంగం చదవడం తెలియదా? లేక రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రవర్తించాలనే ఉద్దేశపూర్వకంగా ఆయన ఇలా చేస్తున్నారా? అంటూ సందేహం వ్యక్తం చేశారు.విజయ్ రెండుసార్లు రాజ్‌భవన్‌కు వెళ్ళినా వట్టి చేతులతో తిరిగి రావడం చూస్తే గవర్నర్.. రాజ్యాంగ పదవిలో ఉన్న బీజేపీ అన్నారు. రాజ్యాంగం ప్రకారం గవర్నర్ హోదా నామ మాత్రమే.. విచక్షణాధి ారాన్ని బీజేపీ కోసం దుర్వినియోగం చేయడం రాజ్యాంగ ద్రోహం చేయడమేనని ఈ సంద ర్భంగా గవర్నర్ తీరును ఆయన ఎండగట్టారు.

ఇకపై రూ.10 లక్షల వరకు

వడ్డీలేని రుణాలు

హైదరాబాద్, మే07: మహిళా స్వయం సహాయక బృందాలకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క గుడ్ న్యూస్ చెప్పారు. ప్రతి ఒక గ్రూపునకు వడ్డీ లేని రుణాలు రూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచుతున్నట్లు మంత్రి సీతక్క ప్రకటించారు. గురువారం హైదరాబాద్‌లో మహిళా స్వయం సహాయక బృందాలతో మంత్రి సీతక్క సమావేశమయ్యారు.ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. ప్రతి మహిళా సంఘం తీసుకునే రూ. 10 లక్షలు బ్యాంకు రుణాలకు వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తోందని హామీ ఇచ్చారు. మహిళా సంఘాల రుణాలకు ఈ ఏడాది వడ్డీల కోసం రూ.2,500 కోట్లు ఖర్చు చేస్తామని వివరించారు. మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి అన్న నినాదంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం యజ్ఞంలా తామంతా పని చేస్తున్నామని వివరించారు. మహిళలు పేదరికం నుంచి బయటపడినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అందుకే వడ్డీ లేని రుణాలు ఇప్పించి ఆర్థికంగా మహిళలను ఎదిగేలా చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో తాము పనిచేస్తున్నామని తెలిపారు. అన్ని రంగాల్లో మహిళలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. 40 శాతం పంట కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు అప్పగించామని గుర్తు చేశారు.

రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఎక్కడ?

హైదరాబాద్:బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయాలపై జరిగిన దాడి రాజకీయ వర్గాల్లో పెను సంచలనం సృష్టించింది. ఈ ఘటనను బీఆర్ఎస్ కార్యని ర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రంగా ఖండిం చారు. పట్టపగలే గూండాలాగా ఆఫీసుల్లోకి చొరబడి, వాహనాలను ధ్వంసం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా తన నిరసనను వ్యక్తం చేశారు. పోలీసుల తీరుపై విమర్శలు:దాడి జరిగిన వెంటనే కేటీఆర్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి ఫోన్ చేసి పరామర్శించారు. అక్కడ జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. కళ్ల ముందే ఇంత అరాచకం జరుగుతున్నా పోలీసులు పట్టించుకోకుండా చోద్యం చూడటం సిగ్గుచేటని కేటీఆర్ విమర్శించారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన వారే ప్రేక్షకపాత్ర పోషిస్తే సామాన్యుల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు.రాజకీయ విమర్శలు:కేంద్ర మంత్రి బండి సంజయ్ అనుచరులే ఈ దాడులకు పాల్పడ్డారని కేటీఆర్ ఆరోపించారు. అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేకనే, ఇలా దాడులకు ఉసిగొల్పుతున్నాంని విమర్శించారు. బండి సంజయ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 'బీ టీమ్'లా మారిపోయారని, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హోదాలో ఉండి ఇలాంటి హింసను ప్రోత్సహించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ఆయన దుయ్యబట్టారు.

తల్లి ఇద్దరు చిన్నారులతో అదృశ్యం.. కేసు నమోదు

- తెలిసిన ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు

మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ మే 7

మేడ్చల్ జిల్లా జవహర్‌నగర్ పరిధిలో ఓ మహిళ తన ఇద్దరు చిన్నారులతో కలిసి అదృశ్యమైన ఘటన కలకలం రేపింది.పోలీసుల వివరాల ప్రకారం.. జవహర్‌నగర్‌కు చెందిన శ్రీమతి రొయ్యల లక్ష్మి ఫిర్యాదు మేరకు, ఆమె పెద్ద కుమార్తె రొయ్యల మహిమ రాణి (25) తన కుమార్తె బ్లెస్సీ (5), కుమారుడు ప్రేమ్ జోషువా (2)తో కలిసి గురువారం ఉదయం సుమారు 11:25 గంటలకు కారులో ఎవరికీ చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయింది.బంధువులు, తెలిసిన ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఎన్‌సీసీ క్యాడెట్‌లకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

-మల్కాజిగిరి భద్రతా మండలి, ఆర్మీ అధికారుల సమన్వయంతో కార్యక్రమం నిర్వహణ

- విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై సూచనలు

మన మహతి న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మే 7

కీసర ఆలయ రహదారిలోని మహాత్మా జ్యోతిరావు పూలే పాఠశాలలో గురువారం ఎన్‌సీసీ క్యాడెట్‌ల కోసం ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మల్కాజ్గిరి భద్రతా మండలి సిబ్బంది మరియు ఆర్మీ అధికారుల సమన్వయంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ మరియు రహదారి భద్రతా నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. ప్రయాణాల సమయంలో మరియు వాహనాలు నడిపేట ప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలు, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ విని యోగం ప్రాముఖ్యత, రోడ్డు ప్రమాదాలను నివారించే మార్గాలు వంటి అంశాలను వివరించారు.అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రాణ నష్టం మరియు ప్రమాదాలను తగ్గించవచ్చని సూచించారు. విద్యార్థులు బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించి రహదారి భద్రతకు సహకరించాలని కోరారు.

జిల్లావైద్య108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీలు

- ధన్వాడ,మరికల్ 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా సూపర్వైజర్ సునీల్ కుమార్

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట.

జిల్లా108 అంబులెన్స్ ఉచితసేవలువినియోగించుకోవాలి డి ఎం హెచ్ ఓ. డాక్టర్ జయ చంద్రమోహన్ నారాయణపేట జిల్లా: ధన్వాద: ధన్వాడ మరియుమరికల్ మండల కేంద్రాల్లోని 108 అంబులెన్స్ లను, ఏంఆర్ఐ సంస్థ అధికారులు ముందస్తు సమాచారం ఇవ్వకుండా అంబులెన్స్‌లను చెక్ చేయడం. అంబులెన్స్ లో పరికరాలు, మందులు, సిబ్బంది అత్యవసర సమయాలలో రోగులకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు, గర్భిణీ స్త్రీలు, రోడ్డు ప్రమాద బాధితులు, వడదెబ్బ కేసులు, మరియు ఏ ఇతర వైద్య సహాయం అవసరం ఉన్న తక్షణమే స్పందించి, వారికి ప్రథమ చికిత్స చేస్తూ, దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలని, జిల్లా కోఆర్డినేటర్ సునీల్ కుమార్ ధన్వాద 108 అంబులెన్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు.

విపత్తుల సమయంలో స్థానిక బృందాల పాత్ర కీలకం : మేజర్ జనరల్ సుధీర్ బెహాల్

- విపత్తు నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు సూచనలు

-- గ్రామ తరలింపు ప్రణాళికలు, మాక్ డ్రిల్స్‌పై దృష్టి సారించాలి.

మే 15న టేబుల్ టాప్ ఎక్సర్‌సైజ్ నిర్వహణ



మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా

విపత్తులు, ప్రమాదాల సమయంలో ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలతో పాటు స్థానిక ప్రజలు, ఆపద మిత్రులు, ఎన్‌సీసీ కేడెట్లు, మాజీ సైనికులు, హోంగార్డులు కీలకంగా వ్యవహరించాలని జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ మేజర్ జనరల్ సుధీర్ బెహాల్ సూచించారు.గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ వరదలు, అటవీ మంటలు, పరిశ్రమల అగ్ని ప్రమాదాల సమయంలో వేగవంతమైన స్పందన ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించవచ్చన్నారు. గ్రామ తరలింపు ప్రణాళికలు, అవగాహన కార్యక్రమాలు, మాక్ డ్రిల్స్, అత్యవసర కిట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.మే 15న ఉదయం 10 గంటలకు టేబుల్ టాప్ ఎక్సర్‌సైజ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులతో రైతులకు అధిక లాభాలు: నిర్మలా జగ్గారెడ్డి.

సంగారెడ్డి, మే 7 (మన మహతి న్యూస్):

పోతిరెడ్డిపల్లి రైతు వేదికలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి రైతు వారోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ, డీఈ, ఏఈలు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ తరఫున ఏడీఏ, మండల వ్యవసాయ అధికారులు (ఎంఏఓలు), వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ, కస్టమ్ హైరింగ్ సెంటర్లు, పీఎం-కుసుమ్ పథకం పై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఆధునిక వ్యవసాయ యంత్రాల ప్రదర్శనతో పాటు డ్రోన్ సాంకేతికత వినియోగంపై ప్రత్యేక వివరణ ఇచ్చారు. పెద్ద సంఖ్యలో రైతులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ యంత్రాల వినియోగంతో రైతులు ఖర్చులను తగ్గించుకొని అధిక లాభాలు పొందవచ్చన్నారు. రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, వ్యవసాయాభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ రైతులు ఆధునిక సాంకేతికతను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. వ్యవసాయ, విద్యుత్ శాఖల సమన్వయంతో నిర్వహించిన ఈ రైతు వారోత్సవ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

భానోత్ అర్పిత లక్ష్మణ్ నాయక్ కుమార్తె అఖిల అల్లుడు శ్రీ చరణ్ సంగీత్ కార్యక్రమంలో పాల్గొన్న బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎన్ నాయక్

హనుమకొండ జిల్లా మే 7 న్యూస్

బానోత్ అర్పిత లక్ష్మణ్ నాయక్ కుమార్తె డాక్టర్ అఖిల అల్లుడు డాక్టర్ శ్రీ చరణ్ సంగీత్ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ రూప్ శంకర్ నాయక్ దంపతులు, బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎన్ నాయక్, గంగు నాయక్ దంపతులు, గోవర్ధన్ నాయక్ దంపతులు, రవీందర్ నాయక్ దంపతులు, జర్నలిస్ట్ లావుడియా పల్లవి రాజు నాయక్, మూడు రమేష్ నాయక్, అజ్మేర శ్రీరాం నాయక్ , సదర్ లాల్ , బావు సింగ్ దంపతులు , వీరస్వామి దంపతులు , పోరిక రతన్ సింగ్ దంపతులు, ఖదీ డాక్టర్ చంద్రభాను దంపతులు, వెంకన్న దంపతులు, హట్కర్ శంకర్ నాయక్ దంపతులు, సందీప్ కుమార్ దంపతులు, సునీత, మరియు బంధుమిత్రులు రాజవరం విలేజ్ లో తనుమై రీసాట్ లో సంగీత్ మరియు హల్దీ ఫంక్షన్ ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆటపాటలతో ఆనంద ఉత్సాహాలతో పాల్గొన్న బంధుమిత్రులు

జిల్లా పోలీసు వాహనాలకు వినియోగించిన విడిభాగాల బహిరంగ వేలం.

- ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొని విడిభాగాలను సొంతం చేసుకోవచ్చు.

సంగారెడ్డి, మే 07,మన మహతి న్యూస్ :సంగారెడ్డి జిల్లా సురక్ష ప్రతినిధి: ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా, జిల్లా పోలీసు వాహనాలకు వినియోగించిన కాలం చెల్లిన విడిభాగాలను ఈ నెల 13వ తేదీన (13-05-2026) ఉదయం 11:00 గంటలకు జిల్లా పోలీసు ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో బహిరంగ వేలం వేయడం జరుగుతుందని తెలిపారు.కావున ఆసక్తి గలవారు ఈ వేలం పాటలో పాల్గొని వాహన విడిభాగాలను సొంతం చేసుకోవచ్చని అన్నారు.

వివరాల కోసం సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు:

సాయి తేజ -- 8179412752

నాగార్జున రెడ్డి -- 9440525162

వేలం పాటలో ఈ దిగువ తెలిపిన వస్తువులు కలవు:

1. టైర్లు మరియు ట్యూబ్స్
2. బ్యాటరీలు 3. ఇతర వాహన విడిభాగాలు

జాతీయస్థాయి.క్రీడల్లో ప్రతిభని చాటి వెండి పథకాన్ని సాధించిన హేమలత

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ యాదవ నగర్ కు చెందిన మేస్త్రి మేకల ఆంజనేయులు మణెమ్మ ఏకైక కూతురు హేమలత ఊట్కూర్ బాలికల గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతూ, విశ్రాంత పీఈటి బి.గోపాలం దగ్గర శిక్షణ పొంది, 2025 ఆగస్ట్ రెండో వారంలో మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ లో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొని క్రీడా ప్రతిభని చాటి జాతీయస్థాయి క్రీడలకు ఎంపికై,2025 ఆగస్టు చివరి వారంలో బీహార్ రాష్ట్రం బుద్ధ గయ లో జరిగిన జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొని వెండి పతకము సాధించినది. అలాగే గత జులైలో హైదరాబాదులో జరిగిన అస్మిత ఖేలో ఇండియా ఉమెన్స్ పది కిలోమీటర్ల రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలలో పాల్గొని నాలుగో స్థానం పొంది ప్రశంసా పత్రం పొందినది. అలాగే2026 గత మార్చి 1న సిద్దిపేట జిల్లా కేంద్రం అడవిలో జరిగిన రాష్ట్రం నలుమూలల నుండి 86 మంది పాల్గొన్న పది కిలోమీటర్ల మౌంటెన్ సైకిలింగ్ పోటీలలో నారాయణపేట జిల్లా నుండి హేమలత పాల్గొని అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం పొంది వెండి పతకం, ప్రశంసా పత్రం పొందిన సందర్భంగా నారాయణపేట జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోచ్ బి గోపాలం, కోళ్ల వెంకటేష్ జాతీయస్థాయిలో బంగారు ,వెండి ,కాంస్య పథకాలు సాధించిన మేకల హేమలతను, తల్లిదండ్రులను ఈనెల 7న మక్తల్ యాదవ నగర్ లోని గోపాలస్వామి గుడి ఘనంగా సన్మానించి అభినందించారు. అలాగే కోచ్ బి గోపాలం ను హేమలత తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బి.గోపాలం మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని స్పోర్ట్స్ కోటాలో పై చదువుల కొరకు, ఉద్యోగాల కొరకు సర్టిఫికెట్స్ ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హేమలత తల్లిదండ్రులు మేకల ఆంజనేయులు మణెమ్మ, కోళ్ల వెంకటేష్, గుంతల శివకుమార్, మేస్త్రి జి. శివకుమార్, మూర్తి, కురువ బుడ్డప్ప, కావలి మన్నెమ్మ, పాల్గొన్నారు

బిజెపి జనాగ్రహ సభను చలో పరేడ్ గ్రౌండ్ విజయవంతం చేయండి.

- బిజెపి మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప

మన మహతి. న్యూస్.ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.కృష్ణ. మండలం.

హైదరాబాదులోని సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో మే 10న ఏర్పాటు చేసిన జనాగ్రహ సభను విజయవంతం చేయాలని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు అమర్ దీక్షిత్ కుమార్ ఉ మండల బిజెపి అధ్యక్షులు నల్లే నర్సప్ప అధ్యక్షతన కృష్ణ మండల కేంద్రంలో చలో పెరేడ్ గ్రౌండ్ వాల్ పోస్టర్ ను విడుదల చేస్తూ.. మండల పార్టీ శ్రేణులకు వారు పిలుపునిచ్చారు. జనాగ్రహ సభకు ముఖ్యఅతిథిగా వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీగారు రాష్ట్రంలో దాదాపు 7800 – 8000 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనుల శంకుస్థాపన చేయనున్నారని ఆయన తెలిపారు. మహబూబ్నగర్ పార్లమెంట్ లోనే దాదాపుగా 300 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేయనున్నారని బిజెపి నాయకులు నల్లె నర్సప్ప పేర్కొన్నారు. ముఖ్యంగా కృష్ణ మండలం లోని గుడేబల్లూర్ నుండి మహబూబ్నగర్ వరకు నాలుగు లైన్ల జాతీయ రహదారి పనుల ప్రారంభోత్సవం మరియు కృష్ణ మీదుగా వెళ్లే వాడి నుండి గుంతకల్లు వరకు వెళ్లే నాలుగు రైల్వే లైన్ల అభివృద్ధి పనుల శంకుస్థాపన అంకురార్పణ చేస్తారు కాబట్టి పార్టీ శ్రేణులు

యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ జనాగ్రహ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన పైన, ఇటీవల పార్లమెంట్ లో ఆడవారికి 33 శాతం రిజర్వేషన్ ను కల్పించి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని మహిళా బిల్లును మోడీ ప్రభుత్వం తీసుకువస్తే ఆ బిల్లును పార్లమెంటులో వీగిపోవడానికి కారణమైన కాంగ్రెస్ కుటిల రాజకీయం యావత్ తెలంగాణ కు వినిపించేలా ఈ సభ ద్వారా మోడీ కాంగ్రెస్ పార్టీని నిలదీయడానికి వస్తున్నారని ఆయన అన్నారు. దేశాన్ని గతంలో దాదాపు 60 ఏళ్లు గా పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం దేశాన్ని అదోగతి పాలు చేసిందని ఆయన మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ గారు దేశాన్ని వికసిత్ భారతే లక్ష్యంగా పనిచేస్తున్నారని అందులో భాగంగానే తెలంగాణలో అభివృద్ధి పనుల ప్రారంభించడానికి వస్తున్నారని మోడీ మూడవసారి ప్రధాని అయ్యాక తెలంగాణకు రావడం ఇదే మొదటిసారి కనుక మండలంలోని అన్ని బూత్ ల నుండి పార్టీ శ్రేణులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అమరకుమార్ దీక్షిత్, మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప, మాజీ అధ్యక్షులు జెగ్గిలి ఉసెనప్ప మండల ఉపాధ్యక్షులు డీకే కిష్టప్ప, మల్లారెడ్డి గౌడ,ప్రధాన కార్యదర్శులు నారాయణ బాట్, డి రాఘవేంద్ర, సీనియర్ నాయకులు సచిన్ బాట్,శంకరయ్య శెట్టి మండల నాయకులు సబూగౌడ్, గురుపు మల్లేష్,అలిగేరి శివాజీ, నక్క తాయప్ప, గౌరీశంకర్ పాల్గొన్నారు.

రైతుల దోపిడి పై పోరు 11న నారాయణపేట జిల్లా. కలెక్టరేట్ ధర్నా.

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్

నియోజకవర్గం.నిర్వాహకులు యజమాను లు కలిసి రైతులను నిలువు దోపిడీ చేస్తున్న పట్టించుకోని అధికారులు రైస్ మిల్లులు యజమానులు, కొనుగోలు కేంద్రాలను తమ గుప్పిట్లో ఉంచుకొని రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సి ఆర్ గోవింద్ రాజ్ విమర్శించారు. గురువారం రోజు మక్తల్ మున్సిపల్ పరిధిలో చందాపూర్ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. రైతులతో మాట్లాడారు ఈ సందర్భంగా రైతులు పడుతున్న బాధలను సిపిఎం దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. 40 కేజీల బస్తా నుంచి మూడు నుండి నాలుగు కిలోల తరుగు తీస్తున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రం కు దాన్యం తెచ్చిన రైతు వారం రోజులు పడిగాపులు కాయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. నిబంధనల ప్రకారం కాళీ బస్తా బరువు కు 600 గ్రాములు తరుగు తీయాల్సిన నిర్వాహకులు కొనుగోలు కేంద్రం వద్ద కిలన్నర, రైస్ మిల్ తమ దగ్గర తూకం చేస్తూ మరో కిలోనర 100 బస్తాలకు మరో 40 కేజీల బస్తాలు అదనంగా

తీసుకుంటున్నారని మొత్తం మూడు కిలోల చొప్పున ధాన్యమును తీసుకుంటున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్న నిర్వాహకులతో రైస్ మిల్ యజమానులు కుమ్మక్కై రైతులను నిరుదోపిడి చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. గత సంవత్సరం లో లేవీ బకాయి పడ్డ రైస్ మిల్లులు యజమానులపై నేటికీ తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం కదలాలని ఆరుగాళ్లం రైతు దగపడకుండా చూడాలని కోరారు. రైతులకు వెంటనే గన్ని బ్యాగులు పంపిణీ చేసి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన అధికారులకు కోరారు. మే 11న నారాయణపేట్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో రైతులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి శివ రైతు సంఘం మండల నాయకులు కే అశోక్ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.అభినందనలతో గోవింద్ రాజ్ సిపిఎం జిల్లా నాయకులు మక్తల్

పోక్సో, అత్యాచార కేసులలో మహిళలు, బాలికల భద్రతకు "భరోసా" పెద్దపీట.

- భరోసా సెంటర్, సిబ్బంది సేవలు అభినందనీయం: జిల్లా ఎస్పీ.

- భరోసా 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా భరోసా కేంద్రంలో నిర్వహించిన వేడుకలకు హాజరైన జిల్లా ఎస్పీ

- పరితోష్ పంకజ్, ఐపీఎస్,అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్.

సంగారెడ్డి, మే 07,మన మహతి న్యూస్ : భరోసా 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్., అదనపు ఎస్పీ శ్రీ చైతన్య రెడ్డి, ఐపీఎస్. హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాల నేపథ్యంలో వర్మ కమిటీ సిఫార్సుల ఆధారంగా, నిర్భయ ఘటన అనంతరం పోక్సో, అత్యాచార కేసులలో బాధిత మహిళలకు అన్ని రకాల సేవలను ఒకే వేదికపై అందించాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా 2016 మే 7వ తేదీన ఆనాటి

ఉమెన్ సేఫ్టీ వింగ్ డైరెక్టర్ స్వాతి లక్రా, ఐపీఎస్. గారి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో భరోసా కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు.గత 10 సంవత్సరాలుగా పోక్సో, అత్యాచార కేసులలో బాధిత మహిళలు, బాలికల భద్రతకు పెద్దపీట వేస్తూ, ఫిర్యాదు నమోదు నుండి న్యాయస్థానంలో తుది తీర్పు వెలువడే వరకు మెడికో–లీగల్ సేవలు సహా అన్ని రకాల సేవలను ఒకే గొడుగు కింద అందిస్తూ, బాధిత మహిళల, ప్రజల మన్ననలు పొందుతూ తెలంగాణ భరోసా సేవలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఎస్పీ గారు పేర్కొన్నారు.

ప్రస్తుత ఉమెన్ సేఫ్టీ వింగ్ డైరెక్టర్ చారుసిన్హా ఐపిఎస్ ఆధ్వర్యంలో భరోసా సెంటర్‌లో శిక్షణ పొందిన సిబ్బంది బాధిత మహిళలను అక్కున చేర్చుకొని వారిలో ధైర్యాన్ని నింపుతూ, సమస్యలతో వచ్చిన వారికి నిష్ణాతులైన భరోసా సిబ్బందిచే కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు మెడికల్, లీగల్, కాంపెన్సేషన్ తదితర సేవలను ఒకే వేదికపై అందిస్తూ, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా సేవలందిస్తున్నారని సిబ్బంది సేవలను కొనియాడారు. అనంతరం అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. పోక్సో, అత్యాచార కేసులలో బాధితులు ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేదని, చిన్న సమాచారం అందిన వెంటనే భరోసా సెంటర్ సిబ్బంది మీ చెంతకు చేరుకుని అన్ని రకాల సేవలను అందిస్తారని తెలిపారు. పోక్సో, మహిళలపై నేరాలను నియంత్రించేందుకు పాఠశాలలు, కళాశాలల్లో తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మీకు జరిగిన అన్యాయం గురించి నిర్భయంగా ముందుకు వచ్చి ఫిర్యాదు నమోదు చేయాలని, న్యాయస్థానం ముందు దోషులకు శిక్ష పడినప్పుడే తిరిగి నేరాలకు పాల్పడేందుకు వెనకడుగు వేస్తారని అన్నారు.

సంగారెడ్డి జిల్లా భరోసా సేవలు:

- పోక్సో కేసులు -- 688

- అత్యాచార కేసులు -- 85

- కిడ్నాప్ కేసులు -- 162

- మొత్తం కేసులు -- 935

- నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు -- 175

- హోమ్ విజిట్స్ -- 249

- వైద్య పరీక్షలు -- 531

- మిషన్ వాత్సల్య స్కాలర్‌షిప్ ద్వారా 24 మంది లబ్ధిదారులకు రూ. 6,40,000/- అందజేయడం జరిగింది.

- పరిహారం పొందిన మొత్తం బాధితులు -- 468 మంది

- మొత్తం పరిహారం -- రూ. 1,83,42,500/-

ఈ కార్యక్రమంలో డీఎస్పీ సత్యయ్య గౌడ్, టౌన్ ఇన్స్పెక్టర్ రాము నాయుడు, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ పూలబాయ్, భరోసా కోఆర్డినేటర్ దేవలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఒక నర్స్ గా 8 యేళ్లు కుష్టు వ్యాధి వ్యాధిగ్రస్తులకు సేవ చేశా.

- అంతర్జాతీయ నర్స్ డే వారోత్సవాలలో తన జ్ఞాపకాలను వెల్లడించిన టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి.

సంగారెడ్డి, మే 07,మన మహతి న్యూస్ :

సంగారెడ్డి ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఆధ్వర్యం లో సంగారెడ్డి కలెక్టరేట్ ఆడిటోరియం లో ఇంటర్ నేషనల్ నర్సింగ్ డే వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి నిర్మలా జగ్గారెడ్డి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ తాను రాజకీయాలలోకి రాకముందు నర్స్ గా పనిచేసిన అనుభవాలను అందరితో పంచుకున్నారు. ఒక మారుమూల గ్రామం నుండి వచ్చిన తాను నర్సింగ్ వృత్తి మీద ఎంతో ఇష్టం తో బీఎస్సీ నర్సింగ్ చదువుకున్నానని తెలిపారు. నర్స్ గా ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ వృత్తి జీవితం లో భాగంగా 8 సంవత్సరాలు కుష్టు రోగుల వార్డులో పని చేసి వారికి సేవలు అందించానని తెలిపారు. తన భర్త జగ్గారెడ్డి ప్రోత్సాహం తో ఉద్యోగం మానేసి రాజకీయాలలోకి వచ్చానని నర్సింగ్ విద్యార్థులకు తన అనుభవాలను వివరించారు.

అనారోగ్యంతో చికిత్స పొందుతున్న హోం గార్డ్‌ను పరామర్శించిన ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, మే 7, మన మహతి న్యూస్ : సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హోం గార్డ్ శంకర్ గుండె సంబంధిత సమస్యతో సంగారెడ్డి ప్రైడ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం

తెలుసుకున్న జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు.ఈ సందర్భంగా శంకర్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న ఎస్పీ, మెరుగైన చికిత్స అందించాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. చికిత్సకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు.శంకర్‌తో మాట్లాడిన ఎస్పీ, జిల్లా పోలీసు శాఖ తరఫున అన్నిరకాలుగా అండగా ఉంటామని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పారు. హోం గార్డులు పోలీసు శాఖలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సంక్షేమానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ సత్యయ్య గౌడ్ తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మినీ స్టేడియం పరిశీలించిన అధికారులు

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ పట్టణంలోని గ్రౌండ్ ఆవరణలో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చొరవతో 20 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేయనున్న మినీ స్టేడియం పనులను గురువారం ఎస్ ఈ శ్రీనివాసరెడ్డి, డి ఈ ఉపేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని మాట్లాడుతూ... మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో.. 20 కోట్ల రూపాయలతో పూర్తి అధునాతన స్థాయిలో అథ్లెటిక్స్, కబడ్డీ ట్రాక్, షటిల్, వాకింగ్ ట్రాక్ , వాలీబాల్ ఇతర అన్ని విభాగాలను ఏర్పాటు చేస్తూ అత్యంత భారీ స్థాయిలో మినిస్ట్రీయం ఏర్పాటుకు మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారని తెలిపారు. కార్యక్రమంలో కోఆప్షన్ నెంబర్ వల్లంపల్లి లక్ష్మణ్, టౌన్ కాంగ్రెస్ అధ్యలక్షుడు రవికుమార్, ఏఈ అశోక్, ఆనంపల్లి రాము, వల్లంపల్లి మధు, గురురాజ్ ,ప్రవీణ్ కుమార్, వినయ్, శ్రీహరి, పాండు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

కరీంనగర్ ఘటనను తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ నాయక్



మన మహతి న్యూస్ సుజాత నగర్

కరీంనగర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే శిబిర కార్యాలయంపై జరిగిన దాడిని బీఆర్ఎస్ సుజాతనగర్ మండల అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ నాయక్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ మంత్రి గంగుల కమలాకర్‌కు సంబంధించిన శిబిర కార్యాలయంపై కర్రలు, ఇనుపరాడ్లతో దాడి చేయడం దారుణమని అన్నారు. ఇది ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే కార్యాలయం ప్రజలకు సేవలు అందించే స్థలం అని, అలాంటి కార్యాలయంపై దాడి చేయడం అనైతిక చర్య అని విమర్శించారు. ఈ ఘటనలో కార్యాలయ సామగ్రి, అద్దాలు, వాహనాలు ధ్వంసమయ్యాయని తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, ప్రజాప్రతినిధులకే రక్షణ లేకుంటే సాధారణ ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాజకీయ దాడులకు పాల్పడుతున్నాయని విమర్శించారు.దేశంలో నిరుద్యోగం, ధరల పెరుగుదల, ఆర్థిక సమస్యలు పెరిగిపోయాయని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. ఎన్ని దాడులు జరిగినా బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని లావుడ్యా సత్యనారాయణ నాయక్ స్పష్టం చేశారు.

తమిళనాడు గవర్నర్ వ్యవహారం హాస్యాస్పదం :జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

- తమిళనాడు గవర్నర్ వ్యవహారం హాస్యాస్పదం: యెర్రా కామేష్

మన మహతి న్యూస్ కొత్తగూడెం కొత్తగూడెం: తమిళనాడు గవర్నర్ వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు. గురువారం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవల జరిగిన తమిళనాడు ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీకి ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చినా ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఇవ్వకపోవడం హాస్యాస్పదమన్నారు.కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గవర్నర్ వ్యవస్థ పూర్తిగా రాజకీయ మయం అయిందని ఆరోపించారు. గతంలో గోవా, మణిపూర్, మేఘాలయ, కర్ణాటక రాష్ట్రాల్లో జరిగిన పరిణామాలను గుర్తుచేస్తూ, అప్పట్లో ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇచ్చి తరువాత ఫ్లోర్ టెస్ట్ నిర్వహించారని తెలిపారు. అదే విధంగా ఇప్పుడు తమిళనాడులో కూడా విజయ్‌కు ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.టీవీకే పార్టీ 108 మంది ఎమ్మెల్యేలతో అతిపెద్ద పార్టీగా నిలిచిందని, ఇతర పార్టీలు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ముందుకు రాని పరిస్థితిలో గవర్నర్ ఆలస్యం చేయడం వెనుక బీజేపీ రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, ధనుంజయ్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అమలు చేయడం లో అంగన్వాడీలది కీలక పాత్ర.

- టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి.

సంగారెడ్డి, మే 07,మన మహతి న్యూస్ :ప్రభుత్వ పథకాలు పక్కాగా అమలు చేయడం లో అంగన్వాడి టీచర్లు, కార్యకర్తలది కీలక పాత్ర అన్నారు టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి. గురువారం సంగారెడ్డి పట్టణం లోని మహిళా ప్రాంగణం లో అంగన్వాడీ కార్యకర్తల కు స్మార్ట్ ఫోన్లను అందించే కార్యక్రమం లో నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్స్ అందించారు.ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు కార్యక్రమాలు పక్కాగా అమలు చేసే విషయం లో అంగన్వాడి లది కీలక పాత్ర అన్నారు. అంగన్వాడీ లకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అన్లైన్ సేవలు పక్కాగా అమలు చేసి సంగారెడ్డి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్య్ర కమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతో ష్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, కౌన్సిలర్ లు సంగీత మహేష్ , శ్రీకాంత్ గౌడ్ , సిడిపివో లు చంద్రకళ, జయరామ్ నాయక్ లు పాల్గొన్నారు.

పట్టుదల,క్రమశిక్షణ కలిగి ఉంటే ఉన్నత శిఖరాలను సులభంగా అధిగమించవచ్చు:జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

- టెన్త్,ఇంటర్మీడియట్ పరీక్షలలో మంచి మార్కులు సాధించిన జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది పిల్లలను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

మన మహతి న్యూస్ కొత్తగూడెం
ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి మంచి మార్కులు సాధించిన జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది పిల్లలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం జరిగిన కార్యక్రమంలో ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మొత్తం 63 మంది పోలీస్ సిబ్బంది పిల్లలు,వారి తల్లీదండ్రులు హాజరయ్యారు.ముందుగా మంచి మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులు కొంతమంది తమ తల్లీదండ్రుల కష్టాన్ని,భవిష్యత్తులో తాము సాధించాలనుకుంటున్న లక్ష్యాలను వివరిస్తూ ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకుగాను ఎస్పీ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో అహర్నిశలు కష్టపడుతూ ప్రజలకు సేవలు అందిస్తూ తమ పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడుతున్న తల్లిదండ్రులు కష్టాన్ని గుర్తించాలని పిల్లలకు సూచించారు. పట్టుదల,క్రమశిక్షణ,ఆత్మ స్థైర్యం ఉంటే ఎలాంటి కష్టమైన లక్ష్యాన్నైనా సులభంగా సాధించవచ్చని అన్నారు.జీవితంలో ఎల్లప్పుడూ పాఠాలను నేర్చుకుంటూనే ఉండాలని, ప్రతి రోజు ఏదో ఒక కొత్త విషయాన్ని తెలుసుకోవడానికి ప్రయత్నిస్తూ ఉండాలని తెలిపారు.మంచి స్నేహితులను ఏర్పాటు చేసుకొని,దురలవాట్లకు దూరంగా ఉంటూ ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలకు చేరుకొని తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.పోలీస్ కుటుంబంలో పుట్టి పెరిగిన ఎస్పీ గారు బాల్యం నుండి ఐపిఎస్ సాధించే వరకు తన గత స్మృతులను వారితో పంచుకున్నారు. అనంతరం మంచి మార్కులు సాధించి ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీసులు కుటుంబంలోని విద్యార్థినీ,విద్యార్థులకు ఎస్పీ ప్రశంసా పత్రాలతో పాటు మెమెంటోలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు,వన్టౌన్ సీఐ కరుణాకర్,త్రీటౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి,ఎంటిఓ సుధాకర్, హోంగార్డ్స్ ఇంచార్జ్ ఆర్ఐ నరసింహారావు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 ఒక అద్భుతమైన ఘట్టం.

మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి
లోతు వాగు రైతువేదికలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక--99 కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా నిలిచింది. ఈ సందర్భంగా పెద్ద తండా సర్పంచ్ లావుడ్య పూర్ణ గారు గ్రామ అభివృద్ధి అంశాలపై కీలక సూచనలు చేశారు.ఆయన మాట్లాడుతూ, గ్రామంలో దూరంగా ఉన్న విద్యుత్ స్తంభాల మధ్య కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి, లూజ్‌గా ఉన్న కరెంటు తీగలను బిగించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఆర్ అండ్ బి డబుల్ రోడ్డును దృష్టిలో ఉంచుకుని, రోడ్డు క్రాసింగ్ వద్ద భారీ పోల్స్ ఏర్పాటు చేసి, రైతులు ధాన్యం రవాణా చేసేటప్పుడు ఎలాంటి ఇబ్బందులు, ప్రమాదాలు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వీధి దీపాల కేబుల్స్‌ను కొత్తగా బిగించి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా పెద్ద తండా మరియు ఉయ్యాలవాడ గ్రామాల మధ్య వీధి దీపాలు ఏర్పాటు చేసేందుకు కొత్త స్తంభాలు వేయాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ స్థాయిలో సమస్యలను వెలికి తీసి, వాటికి త్వరితగతిన పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయం అని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ అభివృద్ధికి మరింత వేగం చేకూరుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సింగరేణి జిఎం (పర్సనల్).

- సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు పెరిగిన వేతనాల జీఓ వెంటనే
- విడుదల చేయాలి వీడిఎ వేతనాలు చెల్లించాలి:భూక్య రమేష్.
- సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు.
- ప్రతినెల ఏడవ తేదీ లోపే నెలవారి జీతం ఇవ్వాలి.

మన మహతి న్యూస్ కొత్తగూడెం
సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు 2026 సంవత్సరంలో పెరిగిన (విడిఏ) వేతనాలు వెంటనే చెల్లించాలని సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్యా రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక కాంట్రాక్టు కార్మికులు పని ప్రాంతాల్లో జరిగిన జనరల్ బాడీ మీటింగ్ లో భూక్య రమేష్ మాట్లాడుతూ అరకొర వేతనాలతో జీవనం సాగిస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులు పెరిగిన విడిఏ ప్రభుత్వ ఉత్తర్వులు వెంటనే విడుదల చేసి వేతనాలు వెంటనే చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం సింగరేణి జిఎం పర్సనల్ నిర్లక్ష్యంగా వహిస్తున్నారని ఆయన విమర్శించారు. కార్మికుల వేతనాలు పెంచకపోగా, సెంట్రల్ చీఫ్ లేబర్ ఆఫీస్ నుండి పెరిగిన వేతనాల ను చెల్లించకుండా, ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయకుండా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో సమాధానం చెప్పాలని సింగరేణి అధికారులను ఆయన ప్రశ్నించారు . కాంట్రాక్టు కార్మికుల శ్రమతోటి లాభాలు అర్జిస్తున్న సింగరేణి యాజమాన్యం సంబంధిత అధికారులు వెంటనే దృష్టి సారించి పెరిగిన వీడియోను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిఐటియు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు భాస్కర్, గుగులోతు సక్రాం,అనిల్, రమేష్ పాసి , తదితరులు పాల్గొన్నారు

పారదర్శక పాలనతో ముందుకెళ్లాలి'

రుద్రంపూర్, మే 07 : మణుగూరు ఏరియా నుండి కొత్తగూడెం ఏరియాకు బదిలీపై వచ్చిన పర్సనల్ మేనేజర్ తిరుపతిని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ఆధ్వర్యంలో గురువారం జీఎం కార్యాలయంలోని ఆయన చాంబర్‌లో ఘనంగా సన్మానించారు. కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ హాజరై మాట్లాడారు. కార్మికుల సమస్యలను పారదర్శకంగా పరిష్కరించాలని, ఎటువంటి అవకతవకలకు తావులేకుండా విధులు నిర్వహించాలని పర్సనల్ మేనేజర్ తిరుపతిని కోరారు.కార్మికుల పట్ల సానుకూల దృక్పథంతో పనిచేస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సభ్యులు వసికార్ల కిరణ్, కాగితపు విజయ్ కుమార్, బూర్గుల రవికుమార్, మాదాసు ఈశ్వరయ్య, ఫిట్ సెక్రటరీ సూరజ్, వెంకటేశ్వర్లు, మురళి, విద్యాసాగర్, శ్రీకాంత్, తిరుపతి, అన్వర్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు పారా గడపార తట్టలు పంపిణీ చేసిన సర్పంచ్ లావుడ్యా పూర్ణ

మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి
పెద్దతండా గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులలో భాగంగా పని చేస్తున్న కూలీలకు పని ప్రదేశంలో ఉపయోగించుకునేందుకు పారా, గడపార, తట్టలను గ్రామ సర్పంచ్ లావుడ్యా పూర్ణ అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ లావుడ్యా పూర్ణ గారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ పేదల సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టితో పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించడమే కాకుండా, కార్మికులకు అవసరమైన కనీస సౌకర్యాలు కూడా అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో కూలీలు ఇబ్బందులు పడకుండా మట్టి పోవడానికి అనుకూలంగా ఉండేందుకు పారా, గడపార, తట్టలను అందించినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదలు, కూలీల పక్షాన నిలబడి పనిచేస్తుందని, గ్రామ అభివృద్ధి మరియు కార్మికుల సంక్షేమమే తమ లక్ష్యమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇస్మాయిల్, ఉపాధి హామీ కూలీలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ 'రిచ్ కిడ్స్' ట్రాప్ కేసు.. రిమాండ్ రిపోర్ట్‌లో సంచలన నిజాలు

హైదరాబాద్, మే 7 : హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన జూబ్లీహిల్స్ ఇన్‌స్టాగ్రామ్ ట్రాప్ కేసులో పోలీసులు సంచలన విషయాలను వెలుగులోకి తీసుకువచ్చారు. రిచ్ కిడ్స్‌ను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియా ద్వారా మైనర్ బాలికలను ట్రాప్ చేసిన ఈ కేసులో మొత్తం 11 మందిని నిందితులుగా చేర్చినట్లు సమాచారం. కేసుకు సంబంధించిన రిమాండ్ కాపీలో అనేక సంచలన అంశాలు బయటపడగా, మైనర్లను బ్లాక్‌మెయిల్ చేసి లక్షల రూపాయలు వసూలు చేసిన భారీ నెట్‌వర్క్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ రిమాండ్ రిపోర్టు ఏబీఎన్ ఆంధ్రజ్యోతికి చిక్కింది. అందులో ఏముందంటే.ఇన్‌స్టాగ్రామ్ ద్వారా మైనర్‌కు వల..పోలీసుల దర్యాప్తు ప్రకారం.. ప్రధాన నిందితుడు అర్జున్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా బాలికతో పరిచయం పెంచుకున్నాడు. మొదట స్నేహంగా ప్రారంభమైన పరిచయం తర్వాత బలవంతపు సంబంధాలకు దారితీసినట్లు పోలీసులు గుర్తించారు. అర్జున్‌తో పాటు రాజీవ్, వారి స్నేహితుల పాత్ర కూడా ఈ కేసులో ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. బాధితురాలి కుటుంబ సభ్యులు పలుమార్లు అర్జున్‌ను హెచ్చరించినప్పటికీ అతను తన ప్రవర్తన మార్చుకోలేదని సమాచారం. గత ఏడాదిలోనే అర్జున్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు రిమాండ్ రిపోర్టులో ప్రస్తావించారు.అరెస్ట్ అయినా మారని అర్జున్..అర్జున్ గతంలోనే పోక్సో కేసులో అరెస్ట్ అయ్యి బెయిల్‌పై బయ

టకు వచ్చాడు. అయితే జైలు నుంచి విడుదలైన తర్వాత కూడా అతను బాలికతో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తిరిగి కనెక్ట్ అయ్యాడు. దీంతో కేసు మరింత తీవ్రమైంది. బాలిక కుటుంబం అర్జున్‌తో మాట్లాడొద్దని హెచ్చరించినా, ఇంట్లో పని చేసే సరస్వతి అనే మహిళ ఫోన్‌ను వినియోగించి బాలిక అతనితో మాట్లాడినట్లు పోలీసులు గుర్తించారు.పనిమనిషి బ్లాక్‌మెయిల్..ఈ కేసులో మరో కీలక పాత్రగా పనిమనిషి సరస్వతి పేరు బయటపడింది. మైనర్ బాలిక పరిస్థితిని ఆసరాగా తీసుకుని ఆమెను బ్లాక్‌మెయిల్ చేస్తూ రూ.9 లక్షలు వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. అర్జున్‌తో సంబంధాల విషయం బయటపెడతానంటూ బాలికను.. పనిమనిషి బెదిరించినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో ఆమె పాత్రపై పోలీసులు ప్రత్యేకంగా దర్యాప్తు చేస్తున్నారు.మూడు నెలల్లో రూ.13 లక్షలు..ఈ ఏడాది జనవరి నుంచి మార్చి వరకు పలు సందర్భాల్లో అర్జున్ బాలికపై లైంగిక దాడులకు పాల్పడినట్లు పోలీసులు పేర్కొన్నారు. అదే సమయంలో వివిధ అవసరాలు, సమస్యలు అంటూ బాధిత ఽరాలి నుంచి సుమారు రూ.13 లక్షలు తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. అర్జున్ అడిగిన డబ్బులు ఇవ్వడానికి బాలిక ఇంట్లోనే దొంగతనానికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. తన తండ్రికి తెలియకుండా ఇంట్లోని కప్‌బోర్డ్ నుంచి లక్షల రూపాయలు తీసుకుని అర్జున్‌కు ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు .డబ్బులు కనిపించకపోవడంతో..ఇంట్లో పెద్ద మొత్తంలో డబ్బులు కనిపించకపోవడంతో బాలిక తండ్రికి అనుమానం వచ్చింది. డబ్బుల గురించి నిలదీయగా మొదట బాలిక సమాధానం చెప్పలేకపోయింది. తర్వాత అసలు విషయం బయటపడటంతో కుటుంబ సభ్యులు షాక్‌కు గురయ్యారు. ఆ తర్వాత వారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. పోలీసులు వెంటనే విచారణ ప్రారంభించి పలు కీలక ఆధారాలు సేకరించారు.అర్జున్ తల్లి అకౌంట్లలో డబ్బుల లావాదేవీలు..ఈ కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు అర్జున్ తల్లి మీనాకుమారి బ్యాంక్ ఖాతాలను పరిశీలించారు. బాధితురాలి నుంచి ఆమె ఖాతాలకు డబ్బులు జమ అయినట్లు గుర్తించారు. దీంతో ఈ వ్యవహారంలో కుటుంబ సభ్యుల పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. డబ్బుల ట్రాన్సాక్షన్లపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఎవరెవరు వ్యవహారంలో భాగస్వాములయ్యారనే విషయంపై పోలీసులు సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు.మరో బాధితురాలి ఫిర్యాదు..ఈ కేసులో బాలికతో పాటు మరో యువతి కూడా అర్జున్‌పై ఫిర్యాదు చేసింది. దీంతో కేసు మరింత కీలకంగా మారింది. సోషల్ మీడియా ద్వారా యువతులను లక్ష్యంగా చేసుకుని మోసం చేస్తున్న గ్యాంగ్‌పై పోలీసులు పూర్తి దర్యాప్తు చేస్తున్నారు.నార్సింగ్ పోలీస్ స్టేషన్‌కు కేసు బదిలీ..మొదట జూబ్లీహిల్స్ పరిధిలో నమోదైన ఈ కేసును తర్వాత నార్సింగ్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఈ కేసుకు సంబంధించిన అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలిస్తున్న పోలీసులు, త్వరలో మరికొందరిని అదుపులోకి తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.సోషల్ మీడియా మోసాలపై హెచ్చరిక..ఈ ఘటన నేపథ్యంలో పోలీసులు తల్లిదండ్రులకు కీలక సూచనలు చేశారు. పిల్లలు సోషల్ మీడియాలో ఎవరితో మాట్లాడుతున్నారు?, ఎలాంటి అకౌంట్లను ఫాలో అవుతున్నారు? అనే విషయాలపై పర్యవేక్షణ అవసరమని సూచిస్తున్నారు. అపరిచితులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని, బ్లాక్‌మెయిల్‌కు గురైతే వెంటనే కుటుంబ సభ్యులకు లేదా పోలీసులకు సమాచారం

పీసీసీ అధ్యక్షుడికి మాజీ మంత్రి సవాల్.. రాజకీయ సన్యాసానికి రెడీ

హైదరాబాద్ : టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్(కు మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సవాల్ () విసిరారు. రాహుల్ గాంధీ చెప్పినట్టు ప్రతి రైతుకు రూ. 2 లక్షల రుణమాఫీ జరిగి ఉంటే.. తాను రాజకీయ సన్యాసం తీసుకుంటా.. నువ్వు సిద్ధమా. అంటూ ఛాలెంజ్ చేశారు.గురువారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సవాల్ విసిరారు. రూ.50వేల కోట్ల రుణమాఫీ చేస్తామని కేవలం రూ.12 వేల కోట్లు మాత్రమే ఇప్పటివరకు మాఫీ చేశారని వెల్లడించారు. రుణమాఫీపై ఇచ్చిన హామీ గురించి, రేవంత్‌రెడ్డి రుణమాఫీ ఎందు చేయడం లేదని రాహుల్‌గాంధీని ప్రశ్నిస్తున్నామని అందులో తప్పేమిలేదని అన్నారు.కేసీఆర్, కేటీఆర్‌తోనే పదేళ్ల పాటు రైతన్నలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. 2009 నుంచి కేటీఆర్ అప్రతిహతంగా ఎమ్మెల్యేగా ఎన్నుకోబడుతున్నారని, పది సంవత్సరాలు ప్రపంచంలోనే అత్యుత్తమ మంత్రిగా పేరొందిన వ్యక్తని ప్రశంసించారు. జాతీయ మీడియా కూడా కేటీఆర్‌ను జాతీయ స్థాయి నాయకుడిగా గుర్తించిందని వివరించారు.కేటీఆర్ ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారని, ఒక్కసారైనా ఎమ్మెల్యేగా మహేష్‌కుమార్ గెలవలేదని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి మెప్పుకోసం అడ్డగోలుగా, పీసీసీ స్థాయిని మరిచిపోయి , ధనం, అధికార అహంకారంతో మాట్లాడుతున్నారని విమర్శించారు.

మంత్రిగా ఉండి ఇలా మాట్లాడతారా.. కొండా సురేఖపై రాజాసింగ్ ఫైర్

హైదరాబాద్, మే 7 : జై శ్రీ రామ్ అంటే పై నుంచి పైసలు పడతాయా అని మంత్రి కొండా సురేఖ ఎలా అంటారని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎండోమెంట్ మంత్రి అంటే దేవుడికి మినిస్టర్‌లాగా ఉండాలని.. కానీ కొండా సురేఖ ఏ శాఖకు మంత్రి..? అని ప్రశ్నల వర్షం కురిపించారు.(గురువారం) హైదరాబాద్ వేదికగా రాజాసింగ్ మాట్లాడారు. రేవంత్‌రెడ్డి గతంలో ఏబీవీపీలో ఉన్నప్పుడు జై శ్రీరాం అన్నారని ప్రస్తావించారు. మరి ఇప్పుడు తన మంత్రికి జై శ్రీరాం గురించి నేర్పించలేదా..? అని నిలదీశారు. జై శ్రీరాం అంటే కొండంతా బలం వస్తోందని...కానీ అనుచితంగా మాట్లాడితే మంత్రి పదవి పోతుందని ఆమెకు చెప్పాలని అన్నారు. తెలంగాణలో దేవుడి భూముల అమ్మకాలు, కబ్జాలు ఎలా జరుగుతున్నాయో చూస్తున్నామని అన్నారు.ఈ విషయంలో కొండా సురేఖ ఎలాంటి చర్యలు చేపట్టారు...? అని రాజాసింగ్ ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో దేవుడి భూములను ఎంఐఎం నేతలు కబ్జా చేశారని ఆరోపించారు. దేవాదాయ శాఖ అధికారులు వారితో కుమ్మక్కై కమీషన్లు తీసుకుంటున్నారని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌కి దేవాలయాల అభివృద్ధి మీద ధ్యాస లేదని ఆగ్రహించారు. ఎంఐఎం నేతలిచ్చే కమీషన్ల మీదనే ఈ మంత్రికి ధ్యాస ఉందని ఎద్దేవా చేశారు. రాముడి నామాన్ని ఎదిరించడానికి సాహసించేవారు.. ఎవరైనా గాల్లో కొట్టుకుపోతారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి, దయచేసి మీ దేవాదాయ శాఖ మంత్రిని పిలిపించి రాజీనామా చేయించాలని హితవు పలికారు. లేకపోతే మీరు కూడా కేసీఆర్‌మునిగిపోతారని రాజాసింగ్ విమర్శించారు.

పాడి కౌశిక్‌రెడ్డిపై దాడికి యత్నించిన బీజేపీ కార్యకర్తలు గంగుల క్యాంప్ ఆఫీస్ వద్ద ఉద్రిక్తత

కరీంనగర్ : బండి సంజయ్‌పై పాడి కౌశిక్‌రెడ్డి చేసిన వ్యా ఖ్యలు కరీంనగర్‌లో ఉద్రిక్తతకు దారి తీశాయి. డ్రగ్స్ అంశంలో బండి సంజయ్‌ను ఉద్దేశించి కౌశిక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలతో బీజేపీ శ్రేణులు భగ్గుమన్నాయి. కరీంనగర్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రెస్‌మీట్ పెట్టిన కౌశిక్‌రెడ్డిపై దాడికి యత్నించాయి. ఆయన కారుతో పాటు కార్యాలయంలో ఫర్నీచర్‌ను ధ్వంసం చేశాయి. బీఆర్ఎస్ శ్రేణులు ప్రతిదాడులకు సిద్ధమవగా పోలీసులు ఇరువర్గాల్ని చెదరగొట్టారు. కౌశిక్‌రెడ్డి అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.గ న్‌కల్చర్ పెరిగిపోతోంది : కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంలో ప్రెస్‌మీట్ పెట్టిన హుజురాబాద్ శాసనసభ్యులు కౌశిక్‌రెడ్డి బండి సంజయ్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్, సీఎం రేవంత్‌రెడ్డి మధ్య రాజకీయంగా మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని ఆరోపించారు. ఉమ్మడి కరీంనగర్ వ్యాప్తంగా గన్‌కల్చర్ పెరిగిపోతోందని వ్యాఖ్యానించారు. శాంతి భద్రతలు లోపించినా స్థానిక ఎంపీగా బాధ్యత వహించాల్సిన బండి సంజయ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవటం శోచనీయమని మండిపడ్డారు. వేలాది కోట్ల రూపాయల అవినీతి సొమ్ముతోనే ఇటీవల కరీంనగర్ మున్సిపల్ పీఠాన్ని బండిసంజయ్ గెలిచారని కౌశిక్‌రెడ్డి

ఆరోపించారు.అందుకే బండి సంజయ్ తలపై వెంట్రుకలు పోయాయి : సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించకుండా బండి సంజయ్ ఇష్టారీతిన కేటీఆర్‌పై అభాండాలు వేస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్ డ్రగ్స్ తీసుకుంటున్నారని అంటున్న బండి సంజయ్‌పై తామూ అభాండాలు వేయవచ్చు కదా? అన్నారు. తంబాకులో డ్రగ్స్ కలుపుకుని సంజయ్ తింటారని అంటామన్న కౌశిక్‌రెడ్డి డ్రగ్స్ వల్లే బండి సంజయ్ తలపై వెంట్రుకలు పోయాయని అన్నారు. డ్రగ్స్ అంశంలో కేటీఆర్ టెస్ట్‌కు సిద్ధమన్న కౌశిక్‌రెడ్డి బండి సంజయ్ కూడా సిద్ధమా? అని సవాల్ విసిరారు.ఫర్నీచర్ ధ్వంసం : బండి సంజయ్‌పై కౌశిక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలతో క్యాంపు కార్యాలయం వద్ద ఉద్రిక్తత తలెత్తింది. కేంద్రమంత్రి బండి సంజయ్‌పై కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసిస్తూ బీజేపీ కార్యకర్తలు పాడి కౌశిక్‌రెడ్డిపై దాడికి యత్నించారు. కౌశిక్ కారును ధ్వంసం చేసిన బీజేపీ కార్యకర్తలు ఎమ్మెల్యే గంగుల క్యాంపు ఆఫీసులోని ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు.రౌడీషీటర్లతో దాడి చేయించారు : దాడి తర్వాత మళ్లీ మీడియాతో మాట్లాడిన హుజురాబాద్ కౌశిక్‌రెడ్డి తాను చేసిన తప్పేంటని ప్రశ్నించారు. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై తాను కౌంటర్ ఇచ్చానే తప్పా ఎవర్నీ వ్యక్తిగతంగా విమర్శించలేదని అన్నారు. తనపై రౌడీషీటర్లతో దాడి చేయించారని ఆరోపించారు. తనపై దాడి చేసిన అందరిపై హత్యాయత్నం కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.కౌశిక్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు : గంగుల క్యాంపు కార్యాలయంలో ఉద్రిక్తతలతో భారీగా రంగంలోకి దిగిన పోలీసులు బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తలను చెదరగొట్టారు. పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. గంగుల క్యాంపు ఆఫీసులో కౌశిక్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు హుజురాబాద్‌కు తరలించారు. "బండి సంజయ్‌కి నేను ఛాలెంజ్ విసురుతున్నాను. నీకు దమ్ము ధైర్యం ఉంటే రా. ఈ కరీంనగర్ గడ్డ మీద నుంచి సవాల్ విసురుతున్నాను. ఈ గీత భవన్ చౌరస్తాకి రా. నేను కేటీఆర్‌ను తీసుకొస్తాను. అక్కడ ఏ సబ్జెక్టు మీద మాట్లాడుదాం చెప్పు దానిపై మాట్లాడుదాం. ఉట్టి మాటలు మాట్లాడడం కాదు. సబ్జెక్టు మీద చర్చ పెట్టుకుందాం. ఇరిగేషన్? ఆ, హోం డిపార్ట్?మెంట్ ఆ ఏదైనా సరే మాట్లాడుదాం చెప్పండి. మీరు సబ్జెక్టు మీద మాట్లాడకుండా ఊరికే మాటలు అంటే కుదరదు అండి" – కౌశిక్‌రెడ్డి, శాసనసభ్యులుపిరికిపంద చర్యలు : ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బండి సంజయ్ అనుచరుల దాడిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. దాడి జరిగిన వెంటనే కౌశిక్‌రెడ్డితో మాట్లాడానని తెలిపారు. కళ్లముందే ఇంత అరాచకం సృష్టిస్తున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తూ చోద్యం చూడటం సిగ్గుచేటని ఎక్స్ వేదికగా మండిపడ్డారు. సీఎం రేవంత్‌కు బీ–టీంగా మారిన బండి సంజయ్ బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ఈ పిరికిపంద చర్యలకు ఉసిగొలుపుతున్నారని ఎద్దేవా చేశారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉండి తన అనుచరులతోనే శాంతి భద్రతలను దెబ్బతీసేలా వ్యవహరించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ఆరోపించారు.

యూట్యూబ్‌లో చూసి వ్యక్తిని మర్డర్ చేసిన తల్లీకుమారుడు

హైదరాబాద్: ఆ తల్లీ,కుమారుడు ఈ మధ్య బాగా సామాజిక మాధ్యమాలు చూడటం మొదలుపెట్టారు. కావాల్సిన దాని గురించి గూగుల్, యూట్యూబ్‌లో శోధించారు. ఎట్టకేలకు అనుకున్నది వారి కంట పడింది. ఇంకేముంది దాంట్లో చెప్పినట్లే చేశారు. వారి ప్రణాళికను పక్కాగా అమలు చేశారు. కానీ చివర్లో జరిగిన ఓ పొరపాటు వారిని కటకటాల వెనక్కి నెట్టింది. ఇంతకీ ఆ తల్లీకుమారుడు యూట్యూబ్‌లో ఏం చూశారు? దేని గురించి గూగుల్‌లో వెతికారు అసలు వాళ్లిద్దర్నీ పోలీసులు ఎందుకు అరెస్ట్ చేశారు.హైదరాబాద్ జీడిమెట్ల ఠాణా పరిధిలోని చింతల్ చెరుకుపల్లి కాలనీ. ఈనెల 3న ఆదివారం అర్ధరాత్రి పోలీసులు ఓ ఇంటికి వెళ్లారు. అక్కడి పరిసరాలను గమనించగా ఓ శవం బయటపడింది. చనిపోయింది శివారెడ్డి అనే వ్యక్తిగా గుర్తించారు. అక్కడే ఉన్న అరుణ, ఆమె కుమారుడు సాయిరత్నంను అదుపులోకి తీసుకున్నారు. సాయిరత్నం ఫోన్‌ను పరిశీలించగా కత్తితో శివారెడ్డిని హత్య చేసినట్టు వీడియోలు, చిత్రాలు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు.సోషల్ మీడియా చూసి దారుణ హత్య : సంగారెడ్డి జిల్లాకు చెందిన అరుణ భర్త



మృతి చెందడంతో ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లాకు చెందిన శివారెడ్డితో కొన్నేళ్లుగా సహజీవనం చేస్తోంది. ఆమెకు గతంలోనే 19 ఏళ్ల సాయిరత్నం అనే కుమారుడు ఉన్నాడు. వీరిద్దరూ శివారెడ్డి వద్దే ఉంటూ చింతల్‌లో నివాసముంటున్నారు. అయితే శివారెడ్డి తరచూ మద్యం సేవించి తల్లి, కుమారుడిని వేధిస్తుండేవాడు. ఆదివారం మధ్యాహ్నం సాయిరత్నంపై శివారెడ్డి దాడిచేశాడు. ఇంటికి వెళ్లిన తర్వాత కూడా గొడవ జరిగింది. ఇక ఈ వేధింపులు భరించటం వల్ల కాదనుకున్న తల్లీకుమారుడు శివారెడ్డిని హత్య చేయాలని పథకం రచించారు. ఇందు కోసం ఒక వ్యక్తిని ఎలా చంపాలో సామాజిక వెతికి చూశారు. ఆ తర్వాత పక్కా ప్రణాళిక ప్రకారం ండ్డిని అంతమొం దించేందుకు సాయిరత్నం పథకం వేశాడు."అరుణ వాళ్ల కుమారుడు సాయిరత్నం కలిసి ఈ మర్డర్‌ని చేశారు. మృత్యుడు శివారెడ్డి ఇక్కడే హైదరాబాద్?లో పని చేసుకుంటున్నాడు. గత పదేళ్ల నుంచి అరుణకు, శివారెడ్డి పరిచయం ఉన్నట్లు తెలుస్తోంది. అతనికి పెళ్లి కాకపోవడం వల్ల ఆమెతో రిలేషన్? పెట్టుకుని సాధ్యమైనంత వరకు వీళ్లతోనే ఉండేవాడు. అతడు వారితో మంచిగా ఉండకుండా తాగిన మత్తులో తిట్టడం, మానసికంగా, శారీరకంగా వారిని వేధించేవాడు. దీంతో తల్లికుమారుడు కలిసి అతని నుంచి తప్పించడానికి ప్రథకం ప్రకారం ప్లాన్? చేసి శివారెడ్డిని చంపేశారు. ఈ హత్యను ఏ విధంగా చేయాలని ఇద్దరు కలిసి సోషల్? మీడియాలో సర్చ్? చేయడం, కత్తిని కూడా అప్పుడికప్పుడు కొనుగోలు చేయడం జరిగింది" – కోటిరెడ్డి, కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీనిందితులకు 14 రోజుల రిమాండ్ విధింపు : ముందుగా సాయిరత్నం కత్తి కొనుక్కుని వచ్చాడు. ఈ నెల 3న శివారెడ్డి నిద్రలోకి జారుకున్నాక కత్తితో సాయిరత్నం అతని మెడపై నరికాడు. చనిపోయాడని నిర్ధారించుకున్నాక ఆధారాలు లేకుండా చేయాలని రక్తపు మరకలతో తడిసిన దుస్తులను నాలాలో పడేశాడు. తర్వాత ప్లాస్టిక్ డ్రమ్ములో శివారెడ్డి మృతదేహాన్ని కుక్కి ఎవరికీ అనుమానం రాకుండా మాయం చేయాలని తరలించేందుకు స్నేహితుడికి ఫోన్ చేశాడు. సాయిరత్నం స్నేహితుడికి ఫోన్ చేయగా అతను వచ్చి మృతదేహాన్ని చూసి ఆందోళనకు గురయ్యాడు. నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి అసలు విషయం వెల్లడించాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు సాయిరత్నంను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. పథకం ప్రకారం శివారెడ్డిని హత్య చేసిన కేసులో నిందితులను అరెస్టు చేసిన పోలీసులు కోర్టులో హాజరుపరుచగా 14 రోజుల రిమాండ్ విధించింది.

ఓటరు సవరణలో తప్పిదాలు జరిగితే సహించం

హైదరాబాద్ : ఓటరు సవరణలో తప్పిదాలు జరిగితే సహించబోమని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు.ఓటరు మ్యాపింగ్ విధానం, ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం తీరును తెలుసుకున్న ఆయన మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కులో ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని సూచించారు. ఎస్ఐఆర్‌లో కార్యక్రమంలో సాంకేతికతపై అనుభవం ఉన్న వారిని నియమించాలని డిమాండ్ చేశారు. సర్ పై అనేక అనుమానాలు వ్యక్తం అవుతు న్నాయని,వాటిని నివృత్తి చేయాలని కోరారు. పార్టీ పరంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు , ఓటర్లకు అందుబాటులో ఉండాలని కోరారు

కరీంనగర్ పీఎంజే జ్యూవెలరీ షాప్ దోపిడీ కేసులో ట్విస్ట్

కరీంనగర్, మే 7: కరీంనగర్ పీఎంజే జ్యూవెలరీ షాపు దోపిడీ కేసులో ట్విస్ట్ బయటపడింది. దోపిడీ కోసం దుండగులు ఉపయోగించిన బైక్‌కు.. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి వాహనం నంబర్ వాడినట్లు విచారణలో బయటపడింది. హైదరాబాద్‌కు చెందిన మొబైల్ షాపు వ్యాపారి ద్విచక్ర వాహనం నంబర్‌ను దుండగులు వాడినట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే సదరు వ్యాపారిని హైదరాబాద్, కరీంనగర్ పోలీసులు విచారించారు.విచారణలో మొబైల్ వ్యాపారి అపాచీ బైక్ నంబర్‌ను దుండుగులు ఉపయోగించిన బైక్‌కు పెట్టుకుని పోలీసుల దృష్టి మళ్లించే ప్రయత్నం చేసినట్లు బయటపడింది. దీంతో ఆ నంబర్ దోపిడీ దొంగలకు ఎలా తెలిసిందనే దానిపై పోలీసులు ఆరా తీశారు. హైదరాబాద్‌కు చెందిన మొబైల్ వ్యాపారి ఇటీవల తన అపాచీ బైక్ అమ్మడానికి ఖాళీలో పెట్టినట్లు పోలీసులు గుర్తించారు. దుండగులు ఖాళీలో బైక్ నంబర్‌ను గుర్తు పెట్టుకుని ఆ నంబర్‌ను ఉపయోగించినట్లు పోలీసుల విచారణలో తేలింది.

నేను ఆ రోజు బ్రోతల్ కీపర్‌గా వెళ్లా రెండు గంటలు చాలా టెన్షన్ పడ్డా

హైదరాబాద్: సీనియర్ ఐపీఎస్, మల్కాజిగిరి పోలీస్ కమి షనర్ సుమతి ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాఫిక్‌గా మారారు. దిల్‌సుఖ్‌నగర్ బస్టా ండ్ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు ఓ సాధారణ మహిళగా ఆమె స్రీకెట్ ఆపేరషన్ చేపట్టారు. ఆపరేషన్‌లో భాగంగా అర్ధరాత్రి రోడ్డుపై నిలబడిన ఆమెను దాదాపు 40 మంది పోకిరీలు వేధింపులకు పాల్పడ్డారు. జుగుప్సకరమైన మాటలతో ఇబ్బందులకు గురి చేశారు. వారందరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. అయితే సుమతి ఇలా ఫీల్డ్ ఆపరేషన్లు చేపట్టడం ఇదే తొలిసారు కాదు.

ఆమె గంతంలోనూ ఇలాగే సీక్రెట్ ఆపేరషన్లు చేపట్టి అమ్మాయిల అక్రమ రవాణా, వేధింపులకు గురి చేస్తున్న వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. 2004 సమయంలో హైదరాబాద్ కూకట్‌ప ల్లిలో అమ్మాయిలను వ్యభిచార రొంపిలోకి దింపుతున్న ఓ ముఠా ఆట కట్టించారు. ఆ రోజు ఏం జరిగింది..? ఎలా ఆ ముఠాను పట్టుకున్నారనే విషయాలను ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమ్మాయిలతో ట్రాఫికింగ్ చేస్తున్నారన్న సమాచారంతో అప్పట్లో ఓ స్టింగ్ ఆపరేషన్ చేపట్టాం. హైదరాబాద్ నగరంలో చాలా చోట్ల రైడ్ చేశాం. చివరగా.. కూకట్‌పల్లి, చందానగర్ ఏరియాలో మాకు ఓ ఇన్ఫర్మేషన్ దొరికింది. అమ్మాయిలను రొంపిలోకి దింపుతున్న వాళ్లను పట్టుకునేందుకు నేను కూడా ఓ బ్రోతల్ కీపర్ లాగా వెళ్లాలనుకున్నా. మేం చేసిన ఆపరేషన్‌లో అదొక భాగం. దీంతో నేను బిజినెస్ చేసేవాళ్ల దగ్గరకు వెళ్లా. వెళ్తూ వెళ్తూ వెపన్ పెట్టుకున్నా. అమ్మాయిలను సప్లయ్ చేసేవాళ్ల ఆటో ఎక్కి కూకట్‌పల్లి నుంచి బయల్దేరాం. అలా వెళ్తున్న క్రమంలో నన్ను ఫాలో అవుతున్న ఇద్దరు ఎస్సైల వెహికల్ మిస్ అయిపోయింది. చివరకు నన్ను ఓ బ్రోకర్ అమ్మాయిలను ట్రాఫికింగ్ చేసే చోటుకు తీసుకెళ్లారు.అక్కడ లావుగా ఉన్న ఉముగ్గురు లేడీస్ ఉన్నారు. వారితో మాట్లాడటానికి వచ్చిన మరికొందరు అమ్మాయిల సప్లయర్స్ కూడా ఉన్నారు. ఇది చాలా సినిమాటిక్‌గా ఉంది. నన్ను చూసి వాళ్లకు డౌట్ వచ్చింది. ఇంత యంగ్ ఉంది నిజంగానే బ్రోకరా..?

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com